## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:86 | సోమవారం అక్టోబరు 20 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 'కొందరు అతి చేస్తున్నారు'..

విమర్శలపై డీకే శివకుమార్



2లో

## బిహార్ పోరు..

అన్ని పార్టీల్లో వారసత్వ రాజకీయాలు!



2లో

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు: రాజ్ ఠాక్రే



2లో

# గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది: సీఎం రేవంత్‌రెడ్డి



- భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఓటమికి ధరణి చట్టమే కారణం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.
- హైదరాబాద్ శిల్పకళా వేదికలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
- గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం కొంతమంది 'దొరలకు చుట్టంగా' మారి, భూమిపై ఆధిపత్యం చెలాయించడానికి ఉపయోగపడిందని ఆరోపించారు.

2లో

## భారత రాష్ట్రసమితి ఓటమికి ధరణి చట్టమే కారణం: సీఎం రేవంత్

- భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు.
- సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని హెచ్చరించారు.
- హైదరాబాద్ శిల్పకళా వేదికలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన సందర్భంగా, లైసెన్స్ పొందిన సర్వేయర్లంతా బాధ్యతాయుతంగా వ్యవహరించి, రైతులకు సాయం చేయాలని కోరారు.

2లో

## రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా..

భూములు ఎక్కడున్నాయో చూపాలి: కేటీఆర్



మిగతాది 2లో


## నిందితుడికి మంత్రి కొండా సురేఖ ఆశ్రయం ఇవ్వడమా?: సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్: సిమెంటు కంపెనీలకు బెదిరింపుల వ్యవహారంలో నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డీ సుమంత్.. మంత్రి కొండా సురేఖ ఇంట్లో ఎందుకు ఉన్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. నిందితుడికి ఆశ్రయం ఇవ్వడం సరైందేనా? నిలదీశారు. "మంత్రి ఇంటికి వెళ్లేందుకు పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారు? నిందితుడిని కొండా సురేఖ కారులో తీసుకెళ్తే చర్యలు తీసుకోరా? ఈ అంశంలో అసలేం జరిగింది.. ఎక్కడ సెటిల్‌మెంట్ జరిగింది? మంత్రి కుమార్తె ఏకంగా సీఎంపైనే ఆరోపణలు చేస్తే వివరణ ఎందుకు ఇవ్వలేదు?" అని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.

## ఏపీకి మేలు చేసే ఏ అవకాశాన్నీ వదిలిపెట్టొద్దు:

ప్రవాసాంధ్రులతో భేటీలో మంత్రి లోకేశ్




మిగతాది 2లో

## తితిదేలో వైకాపా కోవర్టులను నిరోధించండి: సీఎంను కోరిన ఉద్యోగ సంఘాల నేతలు



మిగతాది 2లో

తిరుపతి (అలిపిరి): తితిదేలో వైకాపా కోవర్టులను నిరోధించాలని, పరకామణిలో దోషులను శిక్షించాలని, శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు దేవస్థానం ఉద్యోగ సంఘాల నేతలు సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. తితిదే సర్వీస్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ ఛైర్మన్ జేవీ నరసింహమూర్తి, టీఎన్‌టీయూసీ అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బాలాజీ తదితరులు అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.

## కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



మిగతాది 2లో

# రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా అని నిలదీశారు. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం రాజేంద్ర నగర్, జూబ్లీహిల్స్ నేతలు పలువురు భారత రాష్ట్ర సమితిలో చేరారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "బడా నేతల ఇళ్లు కూల్చడానికి హైడ్రాకు దారి దొరకట్లేదు. పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూలుస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులో ఉంది. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లరు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోరు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా టచ్ చేయరు. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లరు. పెద్దల ఇళ్ల చిరునామాలు హైడ్రాకు తెలియదు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారు లేరని భావిస్తున్నారు.

పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారు. స్థిరాస్తి వ్యాపారం కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణం. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నే. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశాం. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారు. నాకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఇలా చేశారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారు. భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారు. రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపాలి. కంపెనీలు, భవనాలు నావే అని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలతాయన్నారు. మళ్లీ దీపావళి వచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకెళ్లాం. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు పెడుతున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోంది." అని కేటీఆర్ అన్నారు.

## తితిదేలో వైకాపా కోవర్టులను నిరోధించండి:

మొదటిపేజీ తరువాయి

పరకామణిలో గత రెండేళ్లుగా ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని, తితిదేకి నష్టం వాటిల్లే రీతిలో అతని చర్యలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు.

భూమన కరుణాకర్ రెడ్డికి అనుకూలంగా కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తెదేపా సానుభూతి పరులుగా ఉన్నవారికి బదిలీల అంశంలో న్యాయం జరగటం లేదంటూ విన్నవించారు. లైసెన్సు పోర్టర్లకు కోర్టు నుంచి ఆదేశాల వచ్చినా ఇంతవరకు అమలుకు నోచుకోలేదని, దేవస్థానం ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని, ప్రస్తుతం శాశ్వత ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారికి సర్వీసు రిజిస్టర్లలో లోపాలను సరిచేయాలని, టీఎన్‌టీయూసీకి గతంలో ఉన్న విధంగానే తితిదే ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్యాలయాన్ని కేటాయించాలని విన్నవించారు. ఉద్యోగ సంఘాల నేతల వినతులపై.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఉద్యోగుల సమస్యలపై ఉన్నతాధికారులతో, పాలక మండలితో చర్చించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏపీకి మేలు చేసే ఏ అవకాశాన్నీ వదిలిపెట్టొద్దు:

మొదటిపేజీ తరువాయి

సిడ్నీ: కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేశ్.. సిడ్నీలో ప్రవాసాంధ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని లోకేశ్ అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా.. 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైకాపా హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు.

"చాలా రాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ.. ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్‌కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్నిరంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం. ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి.. అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు.. క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంది" అని లోకేశ్ చెప్పారు.

## కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

మొదటిపేజీ తరువాయి

శ్రీకూర్మం: శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆదివారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి.. పురాణ ప్రాశస్త్యం గురించి తెలుసుకున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేయొచ్చో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. దేశంలోనే 7వ శతాబ్దానికి చెందిన ఏకైక పురాతన కూర్మనాథ ఆలయాన్ని మరింత అభివృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఎంతో ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. మొదటి విడతగా శ్వేత పుష్కరిణి, పిండ ప్రదాన ప్రాంతంలో భవనం, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. దీని కోసం ఇండిగో సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

# మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు: రాజ్ ఠాక్రే

మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే ఆరోపించారు. ఓటర్ల జాబితాను సరిచేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరమని పేర్కొన్నారు. నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్టలను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

"ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, ఠాణె, పుణె, నాసిక్‌లలో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది" అని రాజ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయని, ఇది వారిని బాధపెడుతోందన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే.. తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా భాజపా పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా.. వేయకపోయినా.. మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందిస్తూ.. ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసన్నారు.

మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే.. ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారన్నారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

## గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మన దేశంలో అన్ని మతాల సహజీవనం స్ఫూర్తినిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం కూడా దేశానికి అదే విధంగా స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభ నిర్వహించారు. రాజీవ్ చిత్రపటం వద్ద సీఎం, మంత్రులు నివాళులర్పించారు. "గత 35 ఏళ్లుగా రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర జరుగుతోంది. గాంధీ.. దేశానికి పర్యాయపదం. తమపై పోరాడిన మహాత్మాగాంధీని బ్రిటిషర్లు ఏమీ చేయలేకపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వవాదులు ఆయన్ను పొట్టనపెట్టుకున్నారు. గాంధీని హత్య చేసిన వారు బ్రిటీషనర్ల కంటే ప్రమాదకరమైన వ్యక్తులు. దేశ సమగ్రత, సమైక్యత కాపాడటానికి ఇందిరాగాంధీ ప్రాణాలు కోల్పోయారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే కులగణన చేసి, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం అన్నారు. ఎమ్మెల్యేల అర్హత వయస్సు 21 ఏళ్లకు కుదించాలని, ఇందుకోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామన్నారు.

## భారత రాష్ట్రసమితి ఓటమికి ధరణి చట్టమే కారణం: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని, సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందన్నారు. ఆ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద అధిపత్యం చెలాయించాలని చూశారన్నారు.

" మా గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు. కానీ, భారత రాష్ట్ర సమితి ఓటమికి ధరణి చట్టమే కారణం. అధికారంలోకి వస్తే ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మా ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని తొలగించి భూ భారతి తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో టీజీపీఎస్సీ పునరావస కేంద్రంగా ఉండేది. మా ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేశాం. ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టులో కేసులు వేసి అపాలని చూస్తున్నారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్నాం. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాం. లైసెన్స్ పొందిన సర్వేయర్లంతా బాధ్యతా యుతంగా వ్యవహరించి, రైతులకు సాయం చేయాలి" అని రేవంత్ అన్నారు.

## హైదరాబాద్‌లో కిటకిటలాడుతున్న టపాసుల దుకాణాలు




హైదరాబాద్: భాగ్యనగరంలో టపాసుల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. దీపావళి పండుగ రేపే కావడంతో అబిడ్స్, బేగంబజార్ ప్రాంతాల్లోని బాణసంచా దుకాణాలకు ప్రజలు పోటెత్తారు.

దీపావళి అంటే పటాకుల మోత మోగించాల్సిందే. కాకరపూల వెలుగులు, టపాసుల ధాం..ధాం శబ్దాలతో హైదరాబాద్‌లో పండుగ శోభ సంతరించుకుంది. వివిధ రకాలపైన పటాకులు, క్రాకర్స్ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. గతేడాది కంటే ఈసారి ధరలు తక్కువగా ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి అన్ని వస్తువుల ధరలు వినియోగదారులకు అందుబాటులోనే ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

# 'కొందరు అతి చేస్తున్నారు'.. విమర్శలపై డీకే శివకుమార్

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు రహదారుల దుస్థితి, ట్రాఫిక్ సమస్యలపై కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. విమర్శలు స్వీకరించేందుకు తాను సిద్ధమేనని, కానీ.. కొంతమంది అతి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అటువంటి వాటికి తాను భయపడనని చెప్పారు.

"బెంగళూరు నగర జనాభా 1.40 కోట్లు. స్థానికంగా 1.23 కోట్ల వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. రోజుకు కొత్తగా మూడు వేల వాహనాలు రిజిస్టర్ అవుతున్నాయని రవాణాశాఖ మంత్రి చెబుతున్నారు. ఉపాధి, విద్య, ఇతర పనుల కోసం 70 లక్షల మంది బెంగళూరుకు వస్తుంటారు. నగర జనాభా పెరుగుతోంది. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కాంగ్రెస్ సర్కారుకు ఒక అవకాశం ఇచ్చారు. మేం సేవ చేయాలనుకుంటున్నాం" అని ఓ కార్యక్రమంలో శివకుమార్ తెలిపారు.

"ఇక్కడ వ్యాపారాలు ప్రారంభించిన కొంతమంది నేడు ఉన్నత స్థాయికి ఎదిగారు. అయితే.. వారు తమ మూలాలను మర్చిపోయారు. ట్వీట్‌ల ద్వారా విమర్శలు చేస్తున్నారు. నేను విమర్శలను స్వాగతిస్తున్నాను. ఈ విషయంలో ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే.. అవి ప్రజాస్వామ్య విలువలను పెంచుతాయి. కానీ.. ఈ ముసుగులో కొందరు అతి చేస్తున్నారు. ఇటువంటి విషయాలు నన్ను ఇబ్బంది పెట్టవు. ప్రజలు మాకు ఒక అవకాశం ఇచ్చారు. మేం వారికి సేవ చేయాలనుకుంటున్నాం" అని డీకే వ్యాఖ్యానించారు.

రోడ్లపై గుంతల సమస్యను వాట్సప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు పౌరులకు అవకాశం కల్పించినట్లు డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా ప్రజలకు ఇలాంటి అవకాశం లేదన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర (%ఖుతీఅఞ్ఖుఝ చీవఃం%) హోంశాఖ మంత్రి జి.పరమేశ్వర సైతం స్పందించారు. సమస్యలపై బహిరంగ ప్రకటనలు, మీడియా ముందు మాట్లాడటం వంటివి చేయకుండా.. సీఎం, లేదా బెంగళూరు ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంబంధిత ప్రకటనలు నగరంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఆలోచించాలన్నారు.

# బిహార్ పోరు..

## అన్ని పార్టీల్లో వారసత్వ రాజకీయాలు!

మొదటిపేజీ తరువాయి



ఎన్నికల సమయంలో వారసత్వ రాజకీయాలను ప్రచారాస్త్రంగా మార్చుకుని ప్రత్యర్థులపై విరుచుకు పడుతుండటం చూస్తుంటాం. కానీ, బిహార్‌లో మాత్రం ఆ మాట ఊసే లేదు. ఎందుకంటే అన్ని పార్టీలు రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నవే. అధికార భాజపా, జేడీయూ మొదలుకొని, ఆర్జేడీ సహా అన్ని పార్టీలదీ అదే తీరు. రాష్ట్రంలో ముఖ్య నాయకుల పుత్రరత్నాలు, సతీమణులు లేదా సమీప బంధువులు ఈ అసెంబ్లీ ఎన్నికల సమరానికి సై అంటున్నారు.

**భాజపా నుంచి ఆర్జేడీ వరకు..**

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వారసుడు తేజస్వీ యాదవ్ రాఘోపుర్ నుంచి పోటీ చేస్తున్నారు. తారాపుర్ నుంచి భాజపా నేత, ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), ఆర్జేడీ నేత ఒసామా సాహబ్ (మాజీ గ్యాంగ్‌స్టర్ మహమ్మద్ షాహబుద్దీన్ కుమారుడు) రఘునాథ్‌పుర్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. రాష్ట్రీయ లోక్ మోర్చాకు చెందిన స్నేహలత (పార్టీ అధినేత ఉపేంద్ర కుష్వాహా సతీమణి) ససారం నియోజకవర్గం నుంచి, భాజపా నేత నీతీశ్ మిశ్రా (మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రా కుమారుడు) ఝంఝార్‌పుర్, హిందుస్థాన్ ఆవామ్ మోర్చా నేత దీపా మాంఝీ (కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ కోడలు) ఇమామ్‌గంజ్ నుంచి, జన్ సురాజ్ నేత జాగృతి ఠాకుర్ (ప్రఖ్యాత సోషలిస్టు నాయకుడు కర్పూరీ ఠాకుర్ మనవరాలు) మోర్వా నుంచి, చాణక్య ప్రసాద్ రంజన్ (జేడీయూ ఎంపీ గిర్ధారీ ప్రసాద్ యాదవ్ కుమారుడు) బెల్హార్ స్థానం నామినేషన్లు దాఖలు చేశారు.

### భోజ్‌పురీ.. అసెంబ్లీ ఎన్నికలపై గురి!

జేడీయూ నేతలు కోమల్ సింగ్ (ఎల్జేపీ ఎంపీ వీణాదేవీ కుమార్తె) గయాఘాట్ స్థానం నుంచి, చేతన్ ఆనంద్ (ఎంపీ లవ్‌లీ యాదవ్ కుమారుడు) నబీనగర్ నుంచి పోటీ చేస్తున్నారు. నితిన్ నబీన్ (దివంగత భాజపా నేత నబీన్ కిశోర్ సిన్హా) బంకీపూర్ నుంచి, సంజీవ్ చురాసియా (భాజపా నేత గంగా ప్రసాద్ చురాసియా) దిఘా నుంచి, ఆర్జేడీ రాహుల్ తివారీ (సీనియర్ నేత శివానంద్ తివారీ కుమారుడు) షాహ్‌పుర్ నుంచి పోటీ చేస్తున్నారు. భాజపా నేత రాకేశ్ ఓఝా (దివంగత విశ్వేశ్వర ఓఝా కుమారుడు), వీణా దేవీ (ఆర్జేడీ నేత సూరజ్‌భాన్ సతీమణి) మోకామా నుంచి, శివానీ శుక్లా (ఆర్జేడీ కీలక నేత మున్నా శుక్లా కుమార్తె) లాల్‌గంజ్ నుంచి పోటీలో ఉన్నారు.

### విలువలకు తిలోదకాలు..

పార్టీల్లో వారసుల తీరును చూస్తుంటే సైద్ధాంతిక నిబద్ధత, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలను వారు పెద్దగా పట్టించుకోవడం లేదనే విషయం స్పష్టంగా తెలుస్తోందని ఏఎన్ సిన్హా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యార్థి వికాస్ పేర్కొన్నారు. రాజకీయ కుటుంబాలకు చెందడంతోనే వారి వారసులు తేలికగా ప్రవేశిస్తున్నారని, ఇటువంటి పార్టీలకు వ్యతిరేకంగా ప్రజలు గళం విప్పాల్సిన అవసరం ఉందన్నారు. 77 ఏళ్లలో రాష్ట్రంలో విద్యకు సరైన ప్రాధాన్యం కల్పించకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని అభిప్రాయపడ్డారు.

### సాధారణ కార్యకర్తకు కష్టమే..

బిహార్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాస్థాయిలు చాలా తక్కువగా ఉన్నాయని, ఇటీవల సర్వేలో చూస్తే కేవలం 14.71శాతం మంది మాత్రమే పదో తరగతి ఉత్తీర్ణత సాధించినవారున్నారని వికాస్ పేర్కొన్నారు. వారికి రాజకీయంగా అవగాహన లేనందునే నేతలు వారి వారసులను రాజకీయాల్లోకి తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ రోజుల్లో ఓ సాధారణ పార్టీ కార్యకర్త ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితులు లేని మాట నిజమేనని ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ పేర్కొన్నారు. సంస్థాగతంగా పనిచేసే, ప్రజాసేవ చేసే సమర్థత కలిగిన వారికే తమ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని భాజపా అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ వెల్లడించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల అక్టోబర్ 19 జన సముద్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లాలోని బీర్ పూర్ మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యులుగా మూడేళ్ల కాలం పాటు నియామకం అయిన ట్రస్ట్ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేసి నియామకానికి సహకరించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్రస్ట్ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె డి



సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ ఎ ఏం సి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు,సుషీన్,రవి గౌడ్,హరీష్,నక్కల రవీందర్ రెడ్డి,బక్కశెట్టి ఆంజనేయులు,బొలిశెట్టి గంగారెడ్డి,కప్పల శ్రీకాంత్, ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్, యశోద



రమేష్ ,గుమ్మడి రమేష్, పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవన పెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్,సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ ఎంఆర్ఓగా తోకల శైలు కిరణ్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 19**
కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ తోకల శైలుకిరణ్,తాజాగా విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటారు.ప్రిపరేషన్ సమయంలోనే ఆమె తండ్రిగారు కన్నుమూసిన,తన పట్టుదలతో చదువును కొనసాగించి లక్ష్యం సాధించారు.శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె నియామకపత్రం అందుకున్నారు.అనంతరం ఆమెకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నియామకం పొందారు.కష్టసమయంలో ధైర్యాన్ని కోల్పోకుండా,పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె నిరూపించారు. భవిష్యత్తులో భర్త తోకల బాలరాజు సహకారంతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.



# లక్ష్మీనారాయణ ఛారిటబుల్ హాస్పిటల్‌కు చెందిన సత్య నారాయణ. క్రాకర్ల పంపిణీ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19**
మల్కాజిగిరి లోని నేరేడ్‌మెట్ యాప్రాల్ డివిజన్‌లో దీపావళి సందర్భంగా లక్ష్మీనారాయణ ఛారిటబుల్ హాస్పిటల్‌కు చెందిన సత్య నారాయణ నిర్వహించిన క్రాకర్ల పంపిణీ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హాజరయ్యారు.ఈ దీపావళికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన నెక్స్ట్‌జెన్‌జీఎస్‌టీ సంస్కరణలు ప్రతి ఇంటికి స్వదేశీ స్ఫూర్తిని తీసుకువస్తున్నాయి, వేడుకలను అదనపు పొదుపు మరియు ప్రకాశవంతమైన ఆనందంతో నింపుతున్నాయి. డివిజన్ ప్రెసిడెంట్ ఆదిత్య కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి ధనలక్ష్మి ఆర్కే శ్రీనివాస్ భాను ప్రకాష్ రమణారెడ్డి రమేష్ యాదవ్ పర్వతాలు బిజెపి జిల్లా అధ్యక్షులు



# బీసీలందరూ ఐక్యతతో కలిసి మన హక్కులను మనం సాధించుకోవాలి

- **టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్**

**జనసముద్రం న్యూస్ 19 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**
హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లా ల అధ్యక్షులు హింగే భాస్కర్ శనివారం ఓ ప్రకటన తెలియజేశారు బీసీ రిజర్వేషన్ బందు లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు వామపక్ష పార్టీలు మద్దతు తెలిపిన



అప్పటికి రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో మా వంతు మద్దతు తెలుపుతున్నామని బీసీ లందరూ ఐక్యతతో కలిసి మన హక్కులను మనం సాధించుకోవాలని కోరారు బీసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేపట్టారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదని వారు మండిపడ్డారు బిసి 42% రిజర్వేషన్ తలపెట్టిన బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అందుకుగాను ఎల్కతుర్తి మండలంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు స్కూలు కాలేజీలు స్వచ్ఛందంగా రైతు సంఘం తరఫున బందుకు పిలుపునిస్తూ బంధు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి హన్మకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగ్ భాస్కర్ తెలియజేశారు బీసీ రిజర్వేషన్ బీసీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కృషి చేయాలని కోరారు.

# నివాళులర్పించిన మధిర సీనియర్ రిపోర్టర్ ద నిశెట్టి శ్రీనివాసరావు..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
మాటూరుపేట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు గారి పెద్ద కుమారుడు తాటికొండ కమలాకర్ రావు గారు ఇటీవల అకాల మరణం చెందారు.నేడు వారి స్వగృహం నందు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మధిర నియోజకవర్గ సీనియర్ రిపోర్టర్ దనిశెట్టి శ్రీనివాసరావు గారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఆరోగ్య హాస్పిటల్ లో డబ్బులు కడ్తేనే పేసెంట్ నీ చూస్తాం అంటూనా డాక్టర్లు మేనేజ్మెంట్స్

**హైతాబాద్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19.**
ఆరోగ్య హాస్పిటల్ యాజమాన్యాయం డబ్బులకు ఇచే ప్రాధాన్యత పేసెంట్లకు ఈవడం లేదు హైతాబాద్ లోని ఆరోగ్య హాస్పిటల్ లో డాక్టర్లు డబ్బులు కడ్తేనే పేసెంట్ నీ చూస్తాం అంటునారు మా అన్న కు ఆక్సిడెంట్ అయింది అని ఆరోగ్య హాస్పిటల్ కి తీసుకు వేలినం అయితే డాక్టర్ మా అన్నని చూసి కాలుకు ఒక వేలు విరిగింది కుట్లు వేయాలి అని చెప్పారు సరే వేయండి అంటే మేనేజ్మెంట్ తో మాట్లాడండి అని చెప్పారు మేనేజ్మెంట్ తో మాట్లాడితే పాస్ట్ అమౌంట్ కట్టాలి అని కడుతేనే ట్రీట్మెంట్ చేస్థలం




అంటునారు ఐతే ఇపుడు డబ్బులు లేవు మీరు ట్రిట్మెంట్ స్టార్ట్ చేయండి పక్కనే మా ఇల్లు ఇంటికి వెళ్ళి అమౌంట్ తెస్తా మీరు ట్రీట్మెంట్ చేయండి అంటే. సరే మీరు అమౌంట్ తెచికాటండి అపుడు చేస్తాం అంటునారు డాక్టర్ నీ వెళ్ళి అడుగుతే మాకు వాలు చెపితేనే నేను ట్రీట్మెంట్ చేస్తా అంటున్నారు తొందరగా డబ్బులు కాటండి అని అడుగుతు అటు ఇటు తిరుగుతూ టైమ్ వేస్ట్ చేస్తున్నారు అని అంటునారు బాధితులు అసలు ఈ ఆరోగ్య హాస్పిటల్ లో పేసెంట్ల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునారు డబ్బులకు ఇచే ప్రాధాన్యత పేసెంట్లకు ఈవడం లేదు ఇలాంటి ఆరోగ్య హాస్పిటల్ మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది అంటూనా స్థానికులు

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్.

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామంలో ఈర్లపల్లి మల్లేష్ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు మహేష్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి మృతుడి భార్యకు వెంకటమ్మకి తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ వైసీపీ జోగు వీరయ్య ముత్యాలు బిక్షపతి నవీన్ జంగయ్య చెన్నయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నందిగామ పురుషోత్తమరావు గారి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ!

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
సూర్య భగవానుని ఆశీస్సులతో “ప్రతి ఆదివారం అన్నదానం” కార్యక్రమాన్ని మధిరలోని వైరా రోడ్డు నందు గల వనమా సూరి గారి పెట్రోల్ బంకు వద్ద నందిగామ పురుషోత్తమరావు గారి ఆధ్వర్యంలో అనాధలకు, అన్నార్తులకు దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈరోజు అన్నదాత : శ్రీ కరివేద గంగాధర్ రావు, ధర్మపత్ని శ్రీమతి కాళీమాత దంపతుల ఆర్థిక సహకారం ఈ కార్యక్రమంలో నందిగామ జగన్మోహన్రావు



గారు, నందిగామ నీలిమ లక్ష్మి, యశ్వంత్, వనమా వేణుగోపాలరావు (సూరి), వనమా కిరణ్ కుమార్, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, వంగవేటి రాజశేఖర్, వేములపల్లి శ్రీనివాసరావు, కుంచం కృష్ణారావు, కటకం నరసింహారావు, గొండేల శబరి గణేష్, వేముల నవీన్, ఇరుకుళ్ళ సురేష్, పల్లపోతు గోపాలకృష్ణమూర్తి, లీలావతి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించదల్చిన వారు నందిగామ పురుషోత్తం రావు గారి సెల్ నెంబర్ : 9700921179 కు సంప్రదించి ఆ సూర్య భగవానుని ఆశీస్సులు పొందవలసిందిగా మనవి.

# చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని మండలలో సంపూర్ణం మద్దతు పలికిన ఆల్ పార్టీ నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన ఎమ్మెల్యే

**చేవెళ్ల జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19**
శనివారం జరిగిన ధర్నాలో సంపూర్ణంగా పాల్గొన నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసి ఆధ్వర్యంలో నిన్న చేవెళ్ల నియోజకవర్గంలోని అని రహదారులపై సంపూర్ణంగా ధర్నా నిర్వహించిన బీసీ నాయకులు రిజర్వేషన్ కు మద్దతుగా జరిగిన బంద్ లో పాల్గొని, బీసీలకు మద్దతుగా నిలిచిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మాలదారులకు అన్న ప్రసాద వితరణ ప్రారంభం..


**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
41 రోజులు కొనసాగనున్న అన్నదానం. మధిర పట్టణంలోని శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవాసమితి - మధిర(అర్.వి. స్వామి సిండికేట్) వారి ఆధ్వర్యంలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. దాతల సహాయ, సహకారాలతో అయ్యప్ప, భవాని, శివ, తిరుపతమ్మ, గోవింద మాలదారులకు స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం నందుగల శ్రీ సాయి పసుర ఫంక్షన్ హాల్ లో నేటి నుండి



నుండి 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. తొలి రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాత కర్నాటి వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత 7 సంవత్సరాలుగా శ్రీ స్వామి అయ్యప్ప అన్నదాన సేవా సమితి ఆర్ వి స్వామి సిండికేట్ ఆధ్వర్యంలో మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మాలదారులు అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని సిండికేట్ గురు స్వామి రాచకొండ వెంకటేశ్వరరావు కోరారు.

# కుక్క కాటుకు 60 గొర్రెలు మృతి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 19:-**
బి కొత్తకోట గ్రామపంచాయతీ పరిధిలోని బాలస్వామివారిపల్లికి చెందిన ముత్తమ్మ గారి బాబు వృత్తిరీత్యా గొర్రెల మేపుకుంటూ జీవనాధారం సాగిస్తున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల మధ్య గ్రామ సింహాలైన ఊర కుక్కల దాడిలో 60 గొర్రె పిల్లలు మృతి చెందాయి. జీవనాధారమైన గొర్రె పిల్లలు మృతి చెందడంతో రైతు బాబు కన్నీరు పెట్టుకున్నారు. చుట్టుపక్కల ప్రజలు ప్రభుత్వం సంబంధిత రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల , అక్టోబర్ 19**

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఎక్స్ డిప్యూటీ డిఈఓ గాదె రామకృష్ణారావు ప్రారంభించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్యంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల ఆధ్వర్యంలో 19 .10. 2025 ఆదివారం ఉదయం 7 గంటలకు మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో గల పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ ముందు స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గాదె రామకృష్ణారావు ప్రారంభించి మాట్లాడుతూ శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ,స్వచ్ఛంద కార్యక్రమం ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని ఇంతకుముందు కూడా వారు 2012 నుంచి 2018 వరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ విధంగానే ఇప్పుడు కూడా ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి పర్యావరణాన్ని కాపాడి, ప్రజల



ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందదాయకమని రామకృష్ణరావు తెలిపారు. శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టుగోవింద రెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, పరిశుభ్రతలోనే పరమాత్ముడు ఉన్నాడు అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో, స్వచ్ఛభారత్ అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అన్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క స్ఫూర్తితో ఈ ఆదివారం నుంచి ప్రతి ఆదివారం నిర్విఘ్నంగా ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ప్రభుత్వ ఆఫీసులలో, స్కూల్స్, కాలేజీలలో, పబ్లిక్ ప్రదేశాలలో, వార్డుల్లో, దేవాలయాలలో, చర్చిలలో, మసీదులలో ఎక్కడ అపరిశుభ్రంగా ఉంటే అక్కడ శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ను నివారించి, మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణే మన ధ్యేయంగా



స్వచ్ఛందంగా అందరూ పాల్గొని ముఖ్యంగా యువత, మహిళలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు పెన్షనర్స్ అసోసియేషన్ ప్రక్కన జరిగిన కార్యక్రమంలో ప్లాస్టిక్ ని వేరుచేసి, పిచ్చి చెట్లు, ముళ్ళ చెట్లు తొలగించి, మట్టి పోసి మొక్కలు నాటి ఇంతకు ముందు ఉన్న మొక్కల చుట్టూ మట్టి పోసి పరిశుభ్రంగా ఒక గ్రీనరీ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ అందువలన చంద్రయ్య , రిటైర్డ్ హెచ్ఎం.పాపి రెడ్డి, శ్రీహరి బాబు, రామాంజి, వై.నాగ శంకర్ రెడ్డి, గుంటూరు ప్రభావతి, సిహెచ్.రుక్మిణి, ఏ.రాజేశ్వరి, పి.సైదమ్మ, సిహెచ్.వినయ్ కుమార్, ఏ.వెంకయ్య, ఎం.సురేంద్ర, పి.అజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేసే ప్రజలలో గుర్తింపు గౌరవ లభ్యం....

- **జర్నలిజం వృత్తికి పాత్రికేయులు వన్నె తేవాలి.**
- **నేటి పరిస్థితులకు అనుగుణంగా వార్తాంశాలను కొత్తగా పుంతలు తొక్కించాలి.**
- **గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు ముగిసిన సభ.**
- **ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే , కాలవ ,శ్రీనివాసులు.**
- **జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి.**
- **విప్ కు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ,ఐవీ సుబ్బారావు వినతి.**
- **పాత్రికేయులు నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టండి.**
- **సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్, ఆలపాటి, సురేష్ కుమార్..**

**కుందుర్పి, అక్టోబర్ ,19, జనసముద్రం న్యూస్:.**

సమాజంలో పాత్రికేయులు నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజలలో గుర్తింపు ,గౌరవం లబి స్తుందని, వృత్తికి వన్నె తేవాలని, తద్వారా పాత్రికేయులకు విలువ వుంటుందని అన్నారు., ప్రతి పౌరుడు పాత్రికేయుడవుతున్న నేటి ఆధునిక యుగంలో సామాజికాంశాలను కొత్తగా, వార్తలను కొత్త పుంతలు తొక్కించేలా సమాజానికి ఉపయోగపడే విధంగా వార్తలు రాయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ, శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సి ఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 17, 18న నిర్వహించిన "గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు" శనివారం ముగిశాయి. ఈ సమావేశానికి కాలవ, శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పాత్రికేయులకు వృత్తి ధర్మంలో విశ్వసనీయత అత్యంత ముఖ్యమన్నారు., తద్వారా అది ఒక్కరోజులో వచ్చేది కాదని, నిరంతరం శ్రమించడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్క పాత్రికేయుడు నైపుణ్యంతో ఎదగాలని కోరారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పాత్రికేయులకు చాలా చక్కగా



దోహదపడతాయని అన్నారు. రాయదుర్గంలో పాత్రికేయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనంద దాయకమన్నారు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా కొత్త విషయాలను గ్రామీణ విలేకరులు నేర్చుకునే అవకాశం ఉందని చెప్పారు. వృత్తిలో చాలా విషయాలు నేర్చుకునేందుకు అకాడమీ శిక్షణ కార్యక్రమాలు తోడ్పడతాయని పేర్కొన్నారు, ఫలితంగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను వృత్తి ద్వారా మెరుగు పరచుకోవాలని సూచించారు. కొత్తగా సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు తీసుకున్న ఆలపాటి సురేష్ కుమార్ పాత్రికేయుల విలువలు, వార్త రచన, పాత్రికేయ విధానాలు, ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ప్రశంసించారు.నా రెండో కులం జర్నలిస్టు కులం. అని,ఆ జర్నలిస్టుల కులానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాత్రికేయులకు అక్రిడిటేషన్, ఇళ్ల నివేశ స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య పథకం, విశ్రాంతి జర్నలిస్టులకు పింఛన్ తదిర వంటి వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, సంబంధిత సమాచార శాఖ మంత్రి లు దృష్టికి తీసుకెళ్లితానని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ద్వారా అందించడానికి కృషి చేస్తానన్నారు.తాను గతంలో సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అక్రిడిటేషన్ల విషయంలో చిన్న పత్రికలను కూడా ప్రోత్సహించే వాడినని గుర్తు చేశారు. పాత్రికేయుల సంక్షేమం కోసం మన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని కాలవ, శ్రీనివాసులు పేర్కొన్నారు. సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్, ఆలపాటి కుమార్ మాట్లాడుతూ, పాత్రికేయుడు పనిచేసిన కాలవ, శ్రీనివాసులు రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత కూడా పాత్రికేయులకు అండగా ఉన్నారన్నారు. సమాచారం శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కూడా తన సహాయ సహకారాలు అందించారన్నారు. నేటికీ మనలో ఒకడిగా గర్వకారణ మన్నారు. ఇక గ్రామీణ పాత్రికేయులకు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అందుకోసం సి ఆర్ మీడియా అకాడమీ ద్వారా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని వివరించారు, రాయదుర్గంలో నిర్వహించిన రెండు రోజుల పునశ్చరణ తరగతులు కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను విలేకరులు ఆచరణలో పెట్టాలని కోరారు. ప్రతి ఒక్క విలేకరి ఎథికల్ జర్నలిజన్ని చేయాలని సూచించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, ఐవి, సుబ్బారావు మాట్లాడుతూ, సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కాలవ, శ్రీనివాసులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం విషయంలో, అక్కడేషన్లో అంశాల్లో బాగా కృషి చేశారన్నారు. గతంలో పల్లె, రఘునాథ రెడ్డి కూడా మంత్రిగా పనిచేసి సహకరించారన్నారు. భవిష్యత్తులో కూడా పాత్రికేయులకు గుర్తింపు ఇవ్వడంలో కాలవ, శ్రీనివాసులు ముందుంటారని ఆకాంక్షించారు. జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వంలో కొర్రీలు వేశారని, ఇప్పుడు రాయదుర్గంలో జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల విషయంలో విప్, ఎమ్మెల్యేగా ,కాలవ శ్రీనివాసులు కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల క్రెడిటేషన్ విషయంలో కోత పెట్టిందని, కనుక ఈ ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలని, హెల్త్ స్కీమ్, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు వంటి సంక్షేమం కార్యక్రమాల్లో అక్రిడిటేషన్ అవసరం ఉందనీ అన్నారు. విశ్రాంతి జర్నలిస్టులకు పించను స్కీం విషయంలో అండగా ఉండాలని కోరారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించారన్నారు. సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కూడా పాత్రికేయులకు సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా తోడ్పాటున అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శిక్షణ కార్యక్రమాల కోసం వీలైనన్ని సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీ యూనియన్ నాయకులు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 200 మంది పాత్రికేయులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.19) జనసముద్రం న్యూస్**

వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ఉపేందర్ ఇటీవల మృతి చెందగా అతని కుటుంబాన్ని మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ పరామర్శించి క్వింటాల్ బియ్యము ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన బాలస్వామి యాదవ్,మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కందుల శ్రీనివాస్,కందుల శేఖర్,కందుల మహేష్,మమ్మద్ జానీ,బొడ్డుపల్లి గణేష్,కందుల రాములమ్మ,కందుల నర్సమ్మ,కందుల ఆగమ్మ,కందుల హేమలత,కందుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19**



శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలో 5 కోట్ల 30 లక్షల నిధుల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... సర్కారు పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న, బీరప్ప మరియు కొండపోచమ్మ ఆలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిదానంపాటి లక్ష్మీఅమ్మవారి ఆలయానికి వెళ్లే రోడ్డు మీద అడుగడుగునా గుంతలే

- **రోడ్ బాగు చేయాలని భక్తుల విన్నపం**



**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, అక్టోబర్ 19**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ శివారులో ప్రత్యక్ష దైవంగా కొలువుదీరిన నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారి కి మెయిన్ రోడ్ మొదలు దేవాలయం వరకు వెళ్ళే రోడ్డు మీద అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆలయానికి వెళ్లే పరిధిలోని రోడ్డు బాగా దెబ్బతిన్నదని, ఆలయానికి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నామంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని పై అధికారులు స్పందించి రోడ్డు పై దృష్టి సారించి రోడ్డు బాగు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని భక్తులు విన్నవించుకొంటున్నారు.

# నిమ్మనపల్లి ప్రాజెక్టు పైకి ఎవరు వెళ్లకండి : ఎస్ఐ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 19:-**





నిమ్మనపల్లి మండలం, ముస్తూరు గ్రామానికి సమీపంలో ఉన్న బహుదా ప్రాజెక్ట్ పైకి ఎవరికి అనుమతి లేదని ఎస్సై తిప్పే స్వామి హెచ్చరించారు. శనివారం ఎస్ఐ ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రమాదకర ప్రదేశాలను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాము ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ ఆదేశాలతో ప్రాజెక్ట్ పై హెచ్చరిక బోర్డుల ఫ్లెక్సిలను ఏర్పాటు చేశా మన్నారు. ఎవరూ గానీ ప్రాజెక్టులోకి దిగడం, ఈత కొట్టడం, లేదా ఇతర ప్రమాదకర కార్యకలాపాలకు దిగడానికి ఎవరికి అనుమతి లేదని ఎస్సై తెలిపారు.

# భయపెడుతున్న బైక్ రేస్

- **అదుపు తప్పిందంటే అనంత లోకాలకే**



**జనసముద్రం న్యూ, మదనపల్లి, అక్టోబర్ 19:-**

అన్నమయ్య జిల్లా, కురబలకోట మండలం,దొమ్మబాయి దగ్గరకు ఆదివారం నలుగురు మైనర్లు బైక్ పై వచ్చారు. ముంబాయ్ టు చెన్నయ్ రోడ్డుపై స్టంట్లు చేయడానికి యత్నించారు. స్థానికులు అడ్డుకోవడంతో హైవేపై మితిమీరిన వేగంతో, నలుగురు పిల్లలు బైక్ ను డ్రైవ్ చేస్తూ ముందు వెళుతున్న వాహనాలను ఛేజింగ్ చేసి కంటేవారిపల్లి వద్ద లారిని క్రాస్ చేశారు. దారి మల్లి మరో దారిలో వెళ్లిపోయారు. పోలీసులు ఇలాంటి వారిని గుర్తించి పిల్లలతో పాటు వారి తల్లి దండ్రులకు కౌన్సిలిఇవ్వాల్చి ఉంది.

# ఈనెల 24న జరుగనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి వివాహం

**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, మాచర్ల, అక్టోబర్ 19**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులైన జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ కార్యక్రమం ఈనెల 24వ తేదీన గుంటూరులోని మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ లో ఉన్న శ్రీ కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వివాహ కార్యక్రమానికి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. అనంతరం ఈనెల 27వ తేదీన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వగ్రామమైన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని టిటిడి కళ్యాణ మండపంలో వివాహ రిసెప్షన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇందుకుగాను వెల్దుర్తి లో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# బిసి లకు 42% రిజర్వేషన్ వచ్చేవరకు పోరాటం కొనసాగుతుంది

- ఈ పోరాటంలో ప్రతి ఒక బిసి పాలుపంచుకొని విజయతీరాలకు చేర్చాలి
- బింగి యుగేందర్ గౌడ్ (వర్కింగ్ ప్రెసిడెంట్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం)

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.19) జనసముద్రం న్యూస్





ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 236వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం ముఖ్యఅతిథిగా బింగి యుగేందర్ గౌడ్ (వర్కింగ్ ప్రెసిడెంట్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.బింగి యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం, రాష్ట్రపతి వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను పరిశీలించేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేసి,వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలను సిఫార్సు చేయాలి.ఈ ఆర్టికల్ ద్వారా అంబేద్కర్ వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం,సమానత్వం,మరియు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే దృష్టి పెట్టారు.అయితే ఆయన ఇచ్చిన ఈ హక్కులు,ఆలోచనలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదు.బీసీలు,ఎస్సీలు,ఎస్టీలు ఇంకా తగిన ప్రాతినిధ్యం మరియు అభివృద్ధి పొందలేకపోవడం అంబేద్కర్ కలల భారతదేశం ఇంకా నెరవేరలేదని స్పష్టంగా చూపిస్తోంది.అందుకే పోరాడితేనే మన హక్కులు మనకి వస్తాయ్,అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పరు మేకలని బలిస్తరు,సింహాలనీ కాదు అని,అందుకే బీసీ అంధరు సింహాలాల గర్జించాలు అని పిలుపునిచ్చారు.డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రచనలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారాయి.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నేను కూడా నాకు తోచిన సహాయ సహకారాలు చేస్తానని తెలియజేస్తున్నాను.మన ఘట్కేసర్లోని యువత ఇలాంటి కార్యక్రమంలో చేపట్టటం చాల సంతోషకరమని చెప్పారు.మహనీయుల జీవిత చరిత్రలను యువకులు అందరు తెలుసుకొని వాలా ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వామ్యులను చేస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులుని అభినందించారు.ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కుల గణన ప్రకారం బీసీ జనాభా సుమారు 56%గా నిర్ధారించబడింది. అయినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఉన్నత విద్యా సంస్థల్లో బీసీ వర్గాల ప్రాతినిధ్యం 10% కంటే తక్కువగా ఉంది.ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్‌ను 25% నుండి 42%కి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నా,ఇంద్రసాహ్నీ తీర్పు (1992) ప్రకారం సుప్రీంకోర్టు నిర్ణయించిన 50% పరిమితి అడ్డంకిగా మారింది.ఇటీవల తెలంగాణ హైకోర్టు మరియు సుప్రీంకోర్టు కూడా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ శాతం పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసి, "కాన్స్టిట్యూషనల్ క్యాప్" ఉల్లంఘన జరుగుతోందని వ్యాఖ్యానించాయి. అయినప్పటికీ, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక సామాజిక పరిస్థితులు,విద్యా వెనుకబాటు, మరియు చారిత్రక అసమానతల కారణంగా అసాధారణ పరిస్థితుల కింద రిజర్వేషన్ పెంపు న్యాయపరంగా సమర్థించబడే అవకాశం ఉంది.తమిళనాడు రాష్ట్రం కూడా ఇలాంటి పరిస్థితుల్లోనే 1993లో రిజర్వేషన్లను 69%కు పెంచి,76వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చింది.దాంతో అది రాజ్యాంగ రక్షణ పొందింది.ప్రస్తుతం తమిళనాడులో బీసీ మరియు ఎంబీసీ వర్గాలకు కలిపి 50% రిజర్వేషన్,ఎస్సీలకు 18%, ఎస్టీలకు 1%, మొత్తంగా 69% రిజర్వేషన్ అమల్లో ఉంది.ఇదే విధంగా తెలంగాణలో బీసీ రిజర్వేషన్‌ను 42%,ఎస్సీ రిజర్వేషన్‌ను 15%,ఎస్టీ రిజర్వేషన్‌ను 10%గా పెంచితే,మొత్తం 67% రిజర్వేషన్ అమల్లోకి వస్తుంది.ఇది సామాజిక న్యాయం పరంగా సమానతను కల్పించే చర్య అవుతుంది.ఈ చట్టం రూపొందించాక,అది తమిళనాడు ఉదాహరణలానే 9వ షెడ్యూల్‌లో చేర్చబడాలి, దీని ద్వారా రాజ్యాంగ రక్షణ పొందుతుంది. తెలంగాణ రాష్ట్రం కూడా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయినప్పుడు మొదట రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి,తర్వాత కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి,ప్రజా ఒత్తిడి మరియు ఉద్యమాల దృష్ట్యా రాష్ట్రం ఏర్పడినట్లు, ఇప్పుడు కూడా అదే విధంగా బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయడానికి భారీ ప్రజా ఉద్యమం, సామాజిక మద్దతు అవసరం. అలాంటి బలమైన ఉద్యమం ఏర్పడితేనే కేంద్ర ప్రభుత్వం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం సాధ్యమవుతుంది అని అరుణ్ కుమార్ తెలియజేసారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ కార్యక్రమంలో మేకల దాస్, (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం),ఎం బాల్‌రాజ్, ఎండీ యూసుఫ్, తోక బాలయ్య,కె సత్యం,కడప రవి,జి అంజయ్య, బి సురేష్ గౌడ్,ఇ జగదీష్, కృష్ణం రాజు, టి శ్రీరామ్,సి.నిఖిల్,ఇ విష్ణువు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మదన మోహన్ తండ్రి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి ....

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19



ఆదివారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే బేతల్ కాలనీ నందు గల టిడిపి నాయకుడు మదన మోహన్ తండ్రి సంవత్సరికం సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళు లర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ... ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సుగవాసి ప్రసాద్ బాబు కి వివాహ పత్రిక అందజేసి ఆహ్వానించిన మురుగు వారి కుటుంబ సభ్యులు

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19



ఆదివారం మధ్యాహ్నం రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం ఎగువ గొట్టివీడు గ్రామం గొల్లపల్లె వాస్తవ్యులు మురుగు సుధాకర నాయుడు కుమారుడు వెంకటాద్రి నాయుడు వివాహానికి ఈనెల 24 వ తేదీన స్వగృహం నందు జరిగే వివాహానికి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వారి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని ఆహ్వానం పలుకుతూ మురుగు వారి కుటుంబం వివాహపత్రికను అందజేసి ఆహ్వానించారు.

# శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామికి రుద్రాభిషేకం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకుని గా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి ఆలయంలో ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలతో అరటి బోదెలు పచ్చి పూల తో సర్వాంగ సుందరంగా అలంకరించారు.మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి ఆదివారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయాన్నే గణపతి పూజ అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఎంతో ఘనంగా స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు.

# పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

జనసముద్రం న్యూస్ నెల్లూరు జిల్లా అక్టోబర్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.





ద్వారకాతిరుమల లో ఆదివారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు బేతేవారి టీవీ 5 రిపోర్టర్ రామకృష్ణ కుమార్తె పుష్పలంకరణ వేడుకల్లో పాల్గొని చిరంజీవి ఖ్యాతి ప్రియ ను ఆశీర్వదించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , మాజీ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వర రావు ,మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి , జి. కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,రామన్న గూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము ,మండల ఐ టీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , సీనియర్ నాయకులు మొగతడకల శ్రీనివాసరావు ,ఇమ్మడి రత్నజి , గ్రామ పార్టీ నాయకులు గువ్వల మావుళ్ళు ,అందుగుల రాములు ,ఊర్ల శ్రీను ,తేలు భరత్ బాబి,గ్రామ జనసేన అధ్యక్షులు కోట అంజిబాబు,గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు , మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ ,పోతన వెంకటేశ్వరరావు ,బోట్ల సాయి, ఘంట శ్రీనివాసరావు, ఓం ప్రకాష్ , చిలుకూరి ధర్మారావు, స్థానిక కూటమి నాయకులు, పాత్రికేయ మిత్రులు తదితరులున్నారు.

# శ్రీ వారి నిత్యాన్నదానానికి విరాళం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఆదివారం తాడేపల్లి గూడెం వాస్తవ్యులు పెండ్యాల కనకమహాలక్ష్మి దంపతులు 1,00,116 /- రూపాయలు విరాళముగా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతల కు దేవస్థానం ఏఈఓ నటరాజు రావు విరాళా బాండ్ ను అందజేసి ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# సాక్షి ఎడిటర్,జర్నలిస్టులపై కేసులు తక్షణమే ఎత్తివేయాలి

- టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.19) జనసముద్రం న్యూస్ భువనగిరి:-

'సాక్షి' దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి,ఇతర జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు,జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, "వార్త రాయడం జర్నలిస్టు ప్రాధమిక బాధ్యత.వార్తలో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు చేసి నిజానిజాలు తెలుసుకోవాలి కానీ,జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని పేర్కొన్నారు.జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని,మీడియాకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియుద్దిన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖదీర్,కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో 21న ఎమ్మార్పీఎస్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 20 ( పామిడి )



అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ ఆదేశాల మేరకు ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై అదే సుప్రీంకోర్టులో జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ఎస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ దళిత జాతి పోరాట ఉద్యమ గళం నేత బొందిమడుగుల టీ.ఎం. రమేష్ మాదిగ పాత్రికేయులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై ఏకంగా అదే సుప్రీంకోర్టులో న్యాయవాదుల సమక్షంలో ఒక న్యాయవాది దాడికి దిగడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రధాన న్యాయమూర్తిపై మరొక న్యాయవాది దాడికి పాల్పడడం అవమానకరమని సిగ్గుచేటని ఆ దాడి ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై జరిగిన దాడిగా తాము భావిస్తూ ఆ దాడికి నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ధర్నా కార్యక్రమంలో మాదిగ దళిత సోదరులు మద్దతుదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు చలపతి కోరారు.

# పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులుగా నాని శ్రీనివాస్ యాదవ్

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జిలుగుమల్లి న్యూస్ అక్టోబర్ 19



ఏలూరు జిల్లాలో నిన్న జరిగిన యాదవ సంఘం కమిటీ సమావేశంలో పోలవరం నియోజకవర్గ తరపున జీలుగుమల్లి మండలం అంకపాలెం గ్రామస్తులు నాలి శ్రీను యాదవ్ ని పోలవరం నియోజకవర్గం తరపున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా తాటియాకులగూడెం గ్రామపంచాయతీ నుంచి రాయి సుబ్బారావు మేకల మంగరాజు జెట్టి రాంబాబు నాలి శ్రీను ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

# ప్రమాద బీమా క్లెయిమ్ అందజేత

జనసముద్రం న్యూస్ 19 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం



ఎల్కతుర్తి పురుషుల పొదుపు సమితి పరిధిలోని సభ్య సంఘమైన జై కిసాన్ పురుషుల పొదుపు సంఘం, దామెర-2 లో సభ్యునిగా కొనసాగుతూ ప్రమాదవశాత్తు మరణించిన సభ్యుడు పోలు రవి నామినికి ప్రమాద బీమా క్లెయిమ్ కింద రూ. 2,00,000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బరిదుల రాజిరెడ్డి, సంఘ అధ్యక్షులు మద్దె అన్నయ్య, దామెర-1 పర్యవేక్షకులు కవ్వంపల్లి మురళి, సమితి గణకులు పోలు పున్నంచందర్, సంఘ గణకులు నరిగె రాజు మరియు సంఘ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సురక్షిత దీపావళిని ఆనందోత్సవాల మధ్య జరుపుకోండి

- **ప్రమాదాల నివారణకు జాగ్రత్తలే ముఖ్యం**
- **తెలంగాణ 108 ఈఎంఎస్ రాష్ట్ర కార్యనిర్వహాధికారి బి.సుధాకర్**


సుధాకర్
తెలంగాణ రాష్ట్ర 108 ముఖ్య కార్యనిర్వహణాధికారి


కరీంనగర్ మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్

**కరీంనగర్(జనసముద్రం న్యూస్)**
భారతదేశంలో అతి ముఖ్య పండుగలో దీపావళి పండుగ ప్రాముఖ్యత ఎంతో ఉందని, దీపావళి పర్వదినాన తెలంగాణ రాష్ట్ర ప్రజలు సురక్షిత దీపావళి జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర 108 ఈ ఏం ఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి సుధాకర్, కరీంనగర్ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, కరీంనగర్ మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పర్వదినాన జరుపుకునే పండుగ ను తెలంగాణ ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని దీపావళి అంటే చెడుపై మంచి సాధించిన కాంతి పండుగ అని బాణసంచా పేల్చడంలో నిర్లక్ష్యం కారణంగా కొందరి జీవితం చీకటిగా మారే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరు ఇది గమనించి జాగ్రత్తలు పాటించి సురక్షిత దీపావళి జరుపుకోవాలని వారు సూచించారు.

**దీపావళి రోజు అత్యవసర పరిస్థితులు**
దీపావళి పండుగ రోజు అత్యవసర పరిస్థితులు 5 నుంచి 10 శాతం వరకు పెరుగుతాయని గత గణాంకాలు చెబుతున్నాయని, దీనిలో వాహన సంబంధిత ప్రమాదాలు, వాహనేతర గాయాలు, బాణసంచా కాల్చడం వలన కలిగే కాలిన గాయాలు విషపూరిత సంబంధిత అత్యవసర కేసులు పెరిగే అవకాశం ఉందని, ప్రస్తుత రోడ్డు ప్రమాదాల కంటే ఇంకా ప్రమాదాలు పెరుగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, భౌతిక దాడులు విద్యుత్ షాకులు వంటి కేసులు కూడా పెరిగే ప్రమాదం ఉందని, దీపావళి నాడు కాల్చే బాణసంచా కాలుష్యంతో పిల్లలకు వృద్ధులకు శ్వాసకోశ సంబంధిత అత్యవసర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని,అస్తమా ,గుండె వ్యాధులు ఉన్న వ్యక్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

**బాణా సంచా కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**
1.టపాసులు కాల్చేటప్పుడు ఒంటిపై వదులుగా ఉండే నూలు దుస్తులు మాత్రమే ధరించాలి. 2.కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలి. 3.చిన్నపిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండి గమనించాలి. 4.కంటికి అద్దాలు, మాస్కులు ధరించాలి. 5.ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడిన తక్షణమే 108కి సమాచారం అందించి అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలి. 108 అంబులెన్స్ అత్యవసర బృందాల సిద్ధం ఎటువంటి అత్యవసర పరిస్థితులలో నైనా అత్యవసర సేవలు అందించడానికి 108 అంబులెన్స్ అత్యవసర సేవల సిబ్బంది ప్రమాదాలు జరిగే చోట సిద్ధంగా ఉంచుతామని 24/7 అందుబాటులో ఉండి ఘటన స్థలానికి క్షణాల్లో చేరుకునేలాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 626 అంబులెన్స్ లు ఉన్నాయని సేవలు అందించేలా ఏర్పాట్లు చేశామని ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయాలని వారు సూచించారు.

**దీపావళి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలి**
108 మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్.. దీపావళి పండుగని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 14 అంబులెన్స్ లు సేవలు అందిస్తాయని ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ కు సమాచారం అందించాలని సూచించారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం చంద్రబాబు స్పందన హర్షణీయం

- **ఏపీ ఎన్జీఓస్ అధ్యక్షులు వెలుగోటి మధు....**



దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం,60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ వింజమూరు తాలూకా(కలిగిరి, కొండాపురం, వింజమూరు)మండలాల అధ్యక్షులు వెలుగోటి మధు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెలుగోటి మధు ఒక ప్రకటనను విడుదల చేశారు.దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం,ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన,హుందాతన చర్చలు..దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం సంతోషదాయకమని తెలిపారు.చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందన్నారు.హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50వేలు నుండి రూ.1 లక్షకు పెంచడం,ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం,వైద్య సేవల సీలింగ్‌ను రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల పైబడేలా పెంచడం,అలాగే ఆరోగ్యశ్రీ (ఈ హెచ్ ఎస్)విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం..ఇవన్నీ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా మధు వెల్లడించారు.ఉద్యోగ సంఘాలు, ఎన్జీఓ హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం,అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమన్నారు.దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి,ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శి డి.వి.రమణలకు ఉద్యోగ సంఘాల తరపున అభినందనలతో పాటు గవర్నమెంట్ ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.పిఆర్సీ కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా జేఏసీ హర్షించిందన్నారు.మిగిలిన సమస్యలన్నింటినీ దశల వారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం,మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం తమ ఏపీ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శి రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్,ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్,ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ పక్షాన ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వింజమూరు తాలూకా ఏపీ ఎన్జీఓస్ అధ్యక్షులు వెలుగోటి మధు సదరు ప్రకటనలో పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ కంచరగుంటలో వైఎస్సార్ కాంగ్రెస్ సంతకాల సేకరణ

**జనసముద్రంన్యూస్, దుర్గి , అక్టోబర్ 19**
పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాలు మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని కంచరగుంట గ్రామం నందు ఆదివారం మెడికల్ కాలేజీ ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ వైస్సార్సీపీ మాచర్ల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి మధు సంతకాలు సేకరణ చేయడం జరిగింది. కందుకూరి మధు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టంలో 2019-2024మధ్య వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వం లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈకాలేజీలు ప్రజా



నిధులతో పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనార్ధం జిల్లాల వారిగా వైద్య విద్య మరియు వైద్య సేవలు అందించేందుకు స్థాపించిపడ్డాయి. ప్రైవేటికరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుంది, ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయి. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ సేవలు దూరంవుతాయి. ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుంది. లక్ష కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయి. ప్రవేట్ ఆసుపత్రులు ప్రజలను దోచుకొనే అవకాశం వుంది. ప్రజానిధులతో నిర్మించిన భవనాల ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలి. ప్రతి జిల్లాలో నాణ్యమైన వైద్య, విద్యా సేవలు అందించాలనే ఉద్దేశానికి భంగం కలగకూడదు, ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం కావాలి అని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కోట పృథ్వీరాజ్, కోట రాజేష్, కందుకూరి విలియం, మాచర్ల రాజు, కోట చినవెంకయ్య, కోట చిన్నిరావు, చాట్ల నాని, కందుకూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ పరిపూర్ణ వెలుగులు నింపాలి

- **వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల.సుజన....**



గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలకు,పారిశుద్ధ్య కార్మికులకు వింజమూరు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ నల్లగొండ్ల సుజన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుజన మాట్లాడుతూ మనిషి తనలోని మూర?త్వాన్ని,అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలుగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. జీవితమంటేనే చీకటి వెలుగుల సమాహారమని, దీపావళి నేర్పే పాఠం ఇదేనని సర్పంచ్ సుజన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటా పరిపూర్ణమైన ఆనంద దీపాలు వెలగాలని,వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని సుజన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ప్రజలు,కార్మికుల జీవితాల్లో వెలుగు జిలుగులు వచ్చాయని వెల్లడించారు.జీవితం కష్టసుఖాల కలబోత అని,చీకటి వెలుగుల విరిపూత కష్టాల్లోనూ సుఖాన్ని కలగనడం ఆశాజీవుల లక్షణం అన్నారు.ఇదే చిమ్మ చీకట్లను వెలిగించే దివ్య దీపావళి చెబుతున్న సందేశమని సర్పంచ్ నల్లగొండ్ల సుజన తెలియజేశారు.

# హిందూ ఉత్సవ సమితి ఆద్వర్యంలో స్నేహ మిలన్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
స్థానిక వరలక్ష్మి పంక్షన్ హాల్ లో హిందూ ఉత్సవ సమితి ముఖ్య కార్యకర్తలు, దాతలతో "స్నేహ మిలన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి రాబోవు కార్యక్రమాలు, చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు, రాంలీల కార్యక్రము మరియు జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించటంతో పాటు, హిందూ ఉత్సవ సమితి కోశాధికారి దండె మహేష్ వార్షిక ఆదాయ వ్యయాలను ప్రకటించగా సభ్యులందరు ఆమోదించటం జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రిటైర్డ్ డిసివో గుర్రం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ సంఘనే ధ్యేయంగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేయడం,



ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోనడం హిందువులు ఐకమత్యం అవుతున్నారని అనడానికి నిదర్శనం అని, హిందువులందరూ ఏకమై సనాతన ధర్మాన్ని కాపాడంలో బాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేశ్, కో-కన్వీనర్ మోలుమురి రమేష్, కోశాధికారి దండే మహేష్ ఉత్సవ సమితి సభ్యులు సిరిపురం భూమయ్య, కొల్లూరి ఆనందం, దూస రాము, దండే లింగన్న, గుండేటి శివ శంకర్, గుర్రం రాంరెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, ఓల్లాల కృష్ణ హరి, జగన్, పబ్బ సత్యనారాయణ, అనుమండ్ల సత్యం, బ్రహ్మణపెల్లి నాగరాజు, అనుపురం లింగయ్య, చల్ల అనూష్, అనుకారి సాయిక్రిష్ణ, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, శ్రీగాద హరీష్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, సులువ సంతోష్, స్వర్గం మహేష్, వరుణ్, సిరిపురం గంగారాం, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# 22న దేవస్థానం పునఃనిర్మాణానికి శంఖుస్థాపన

- **గుండెమడగలలో మహా దైవ ప్రక్రియ ఘట్టానికి శ్రీకారం...**



ఈ నెల 22వ తేదీ బుధవారం నాడు వింజమూరు మండలంలోని గుండెమడగల గ్రామంలో ఒక మహా దైవ కార్యక్రమం ఘట్టానికి గ్రామస్థులు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీవాణి ట్రస్ట్ వారి సౌజన్యంతో దాదాపుగా కోటి రూపాయల అంచనాలతో కూడిన ఆర్థిక సహాయంతో నిర్మాణం గావించబడుతున్న శ్రీ సీతారామ స్వాముల వారి దేవస్థానం పునః నిర్మాణానికి అంగరంగ వైభవంగా శంఖుస్థాపన ప్రక్రియకు నాంది పలకనున్నట్లు శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం పునః నిర్మాణ కమిటీ బృందం తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య శంఖుస్థాపక అతిధులుగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్,విశిష్ట అతిధులుగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమం,జిల్లా ఇంఛార్జ్ మంత్రి మహ్మద్ ఫరూక్,రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాగుంట శ్రీనివాసులు రెడ్డి,జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ,టిటిడి బోర్డు సభ్యులు,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులతో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు,దేవాదాయ దర్మాదాయ శాఖ పరిపాలన మరియు సాంకేతిక విభాగాలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు.కనుక ఉదయం 11:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ బృహత్తర కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలరని గుండెమడగల గ్రామ ప్రజలు ఆహ్వానం పలికారు.

# డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలుతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్రాకర్స్ దుకాణాని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట**
డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసినటువంటి రుణాలను మున్సిపాలిటీ లోని స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన దీపావళి క్రాకర్స్ దీపావళిషాప్ ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని ప్రభుత్వం నిర్దేశించినటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు. ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు , మండల నాయకులు జూపల్లి ప్రమోద్ ,ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరి ఇళ్లు దగ్ధం.



కోవూరు చెరువు కట్ట సంగం లో నివాసం ఉంటున్న గిరిజన మహిళ శేషమ ఇళ్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధంమై సర్వం కోల్పోయింది. ఈ విషయం స్థానికల ద్వారా తెలుసుకున్న కోవూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి సంఘటన స్థలము పరిశీలించి బాధితురాలను పరమరశించి అన్ని వెళ్లాల అండగా ఉంటాము అన్ని తెలియజేసారు.